విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం: రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈ నెల 13న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, 16 న ఆర్‌విఎస్ లా కాలేజిలో ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు, ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కాలేజిలో పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఉంటుందని జిల్లా ఎన్నికల రిటర్నింగు అధికారి చక్రధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు-చిత్తూరు లలో పట్టభద్రుల ఓటర్లు 3,81,181 మంది వున్నారని, పురుషులు 2,45,866 మంది, మహిళలు 1,35,284 మంది, ఇతరులు 31, పోలింగ్ కేంద్రాలు 453 వున్నాయి. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు-చిత్తూరు లలో ఉపాధ్యాయుల ఓటర్లు 27,694 మంది, పురుషులు 16,825 మంది, మహిళలు 10,868 మంది వున్నారు. ఇతరులు 0 పోలింగ్ కేంద్రాలు 176 వున్నాయి. ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను మంచి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవగాహన నిమిత్తం బోర్డ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేవారు తప్పని సరిగా ఏ దైనా గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకు రావాలని, (ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్టు, పట్టాదార్ పాస్ పుస్తకం, ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఆ శాఖకు సంబంధించిన ఐడి కార్డును) ఏదైన ఒక్కటి గుర్తింపు కార్డు తో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈనెల 13న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 16 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగు తుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి మీడియాకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం బయట విజువల్స్ తీసుకోవాలని తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి టెలీకాన్ఫరెన్స్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో రానున్న 48 గంటలు చాలా కీలకమని ఆ సమయంలో ఎలాంటి రాజకీయ ప్రచారాలు జరగకుండా ఎన్నికల ప్రవర్తన నియమా వళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా ఎన్నికల అధికారి వారి క్యాంపు కార్యాలయం నుండి చిత్తూరు- నెల్లూరు-ప్రకాశం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల యంత్రాం గంతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ రోజు శనివారం సాయంత్రం 4 గంటల నుండి పోలింగ్ రోజు 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు నిశ్శబ్ద కాలం పాటింపుపై దృష్టి సారించాలని, ఆ సమయంలో ఎలాంటి రాజకీయ ప్రచారాలుగానీ, ప్రచార సామాగ్రి పంపిణీ గానీ జరగకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎమ్మెల్సీ నియోజక వర్గాలకు సంబంధించని ప్రజా ప్రతినిధులు గాని, రాజకీయ నాయకులు గాని, ఇతర వ్యక్తులు కాని జిల్లాలో ఉండరాదని, జిల్లాలోని అన్ని లాడ్జీలు, హోటళ్లు, ఫంక్షన్ హాల్లు, రిసార్టులను డివిజనల్ అధికారులు, పోలీసులు, ఎం.సి.సి. బృందాలు ముమ్మరంగా క్షుణ్ణంగా తనిఖీ చేసి జిల్లాకు చెందని వారిని జిల్లా బయటకు పంపించాలని అలాంటివారు జిల్లాలో ఎవరు కనపడరాదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎక్కడ కూడా ఉల్లంఘించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎం.సి.సి ఉల్లంఘనలు జరిగినట్లు ఎక్కడ ఫిర్యాదులు అందరాదని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ల సేకరణ కార్యక్రమం ఈ శనివారం సాయంత్రం 5 గంటలకు ముగించాలని తదుపరి ఓటరు జాబితా మార్కుడు ప్రతులను పోలింగ్ కేంద్రాల వారిగా వేరు పరచాలన్నారు. ఈనెల 12వ తేదీ ఆదివారం నుండి పోస్టల్ బ్యాలెట్ లను సంబంధిత ఓటర్లు నేరుగా పోస్టులో చిత్తూరులోని రిటర్నింగ్ అధికారికి పంపాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల వద్ద ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు, పోలీసులు, వెబ్ కాస్టింగ్ విద్యార్థులు తదితర సిబ్బందికి సకాలంలో మంచి ఆహారము మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య బృందాలతో పాటు ప్రథమ చికిత్స పరికరాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మాస్కులు, శానిటైజర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి తప్పని సరిగా మాస్కులు వేసుకునేలా సూచించాలన్నారు.ఈనెల 12 13 తేదీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, అంబులెన్సులు సిద్ధంగా ఉండాలని, ఆరోగ్యశ్రీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పత్రాలు, ఓటర్ల జాబితా మార్కుడు ప్రతులు, ఇండెలిబుల్ ఇంకు, పేపర్ సీట్లు, పెన్నులు తదితర పోలింగ్ సామాగ్రిని అధికారులకు జాగ్రత్తగా అప్పగించాలని, పోలింగ్ సిబ్బందిని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సజావుగా తరలించాలని, అక్కడ వారికి కావలసిన ఏర్పాట్లు సెక్టార్ల అధికారులు, బిఎల్‌వోలు వీఆర్వోలు, వీఆర్ఏ బృందాలు చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోఆదివారంసాయంత్రానికల్లా వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేసి జిల్లాలోని కంట్రోల్ విభాగానికి అనుసంధానం చేయాలన్నారు. ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి జరిగే పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా గమనిస్తామన్నారు. ప్రతి ప్రిసైడింగ్ అధికారికి రెండు బ్యాలెట్ పెట్టెలు రెండు ఓటింగ్ కంపార్టుమెంట్లు అందజేయాలని ఒక బ్యాలెట్ పెట్టె వినియోగం పూర్తయిన తర్వాతనే రెండో పెట్టెను వాడాలని, బ్యాలెట్ పెట్టెలు గానీ, బ్యాలెట్ పత్రాలు గాని ఎటువంటి పరిస్థితుల్లో అనధికార వ్యక్తి వద్ద ఉండకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ సమయంలో పోలింగ్ కేంద్రం దురా క్రమణకు గురి కాకుండా చూడాలని, ఎలాంటి అవక తవకలు జరగ కుండా అన్ని విధాలా పర్య వేక్షించాలన్నారు. పోలింగ్ కేంద్రం లోకి ప్రవేశించే సమయంలో ఓటరు వద్ద ఎట్టి పరిస్థితులను పెన్నులు కానీ, సెల్ ఫోన్లు గాని ఎలాంటి ద్రవపదార్థాలు గానీ, అగ్గిపెట్టెలు కానీ, భోజన పదార్థాలు గాని ఉండరాదని స్పష్టం చేశారు.ఎవరైనా పోలింగ్ సిబ్బంది భోజనం చేయవలసి వస్తే పోలింగ్ కేంద్రం బయటకు వెళ్లి భోం చేసి రావాలని సూచించారు.ఎట్టి పరిస్థితిలోనూ బ్యాలెట్ పత్రాలు గాని, బ్యాలెట్ పెట్టెలు గానీ పాడైపోకుండా జాగ్రత్తగా భద్రపరుచు కోవాలన్నారు.పోలింగ్ ముగిశాక అన్ని రకాల పత్రాలతో సహా బ్యాలెట్ పెట్టేలను సురక్షితంగా నిర్ణయించిన ప్రభుత్వ వాహనాల్లో తరలించి చిత్తూరులో రిటర్నింగ్ అధికారికి అప్పగించా లన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి ప్రక్రియను డివిజన్ అధికారులు పక్కాగా గమనించి అన్ని పోలింగ్ కేంద్రాలను పోలింగుకు సిద్ధం చేయా లన్నారు.జిల్లా కేంద్రంలో 1950 నంబరు తో ఏర్పాటు చేసిన కంట్రోల్ విభాగం చురుగ్గా పనిచేయాలని, వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరిం చేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని ఓటు వేయడానికి వచ్చే ఓటర్ల నుండి సెల్ ఫోన్లు గాని, పెన్నులు గాని తీసుకునే సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కావలసి నంత పోలింగ్ సామాగ్రి ఉండాలని ఎక్కడ కొరత రాకుండా పర్యవేక్షించాలన్నారు. సెక్టోరల్ అధికారులు వారి వద్ద అదనంగా కొంత పోలింగ్ సామాగ్రిని రిజర్వులో ఉంచు కోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, నెల్లూరు, కావలి ఆత్మకూరు ఆర్డీవోలు, ఎన్నికల నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దారులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపిస్తే దోచుకోవడానికి లైసెన్స్ ఇచ్చినట్టే: కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'మేధావులు, పట్టభద్రులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటు వేయండి..రాష్ట్ర భవిష్యత్ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేతిలోనే ఉందని.. ఆయన ఆశీర్వదించిన అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకుందాం..' టిడిపి నెల్లూరు సిటి ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపు నిచ్చారు. 8,9 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జీ మార్నింగ్ వాక్ కు వచ్చేవారితో కోటంరెడ్డి మాట్లాడారు. టిడిపి బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ అభ్యర్థులను గెలిపిస్తే దోచుకునేందుకు మరోసారి లైసెన్స్ ఇచ్చినట్టే అని ఆయన విమర్శించారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు బ్రహ్మం గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్‌లు, జహీర్, ప్రశాంత్, దర్శి హరికృష్ణ, బీసీ బాబు, బ్రహ్మనాయుడు, పాకాల పెంచలయ్య, యాజ్జల శేఖర్ రావు, మన్నెం కిరణ్ చౌదరి,నరహరి, ముజ్జు,సబ్బు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యం: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర -పలేటివారిపాలెం: మండలంలో పాఠశాలలో చదివే విద్యార్థులకు చదువు తో పాటు క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల, పోకూరు, శాఖవరం, వలేటి వారిపాలెం, నలదలపూర్, కె.జి.బి.వి పాఠశాలలలో ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తల్లి దండ్రులకు పలుచూచనలు చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే కార్యక్రమం లో తల్లి దండ్రుల పాత్ర ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలు సాధించి పుట్టిన ఊరును, చదువు చెప్పి న గురువును, చదువుకున్న పాఠశాల ను గౌరవించాలని విద్యార్థులకు చూచిం చారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. రాబోయే పదవతరగతి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్, కమల్ కుమార్, నరసింహ మూర్తి, పద్మజ , గోవర్ధని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగఓట్ల పై చర్యలు చేపట్టండి: సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో దొంగ ఓట్లను అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయస్ సిరాజ్ డిమాండ్ చేశారు. సంతపేట సిపిఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్షాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థులు మేగడ వెంకటేశ్వర రెడ్డి, పొక్కిన బాబు రెడ్డి లను గెలిపించాలని ఓటర్లను కోరారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు ఎలాగైనా గెలవాలని ఓటర్లకు ఓటుకి నోటు అనే నినాదంతో పదివేల రూపాయలు పంచుతున్నారని ఆరోపణలు వెలుతున్నాయన్నారు. ఓటర్లు ఓటు వేసే సమయంలో తమ ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లు తీసుకొస్తే, ఓటర్లకు అనుమతించి ఓట్లు వేసే విధంగా అధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల, టీచర్ల, ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం కావాలంటే, పిడిఎఫ్ అభ్యర్థులని మనం గెలిపించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, సిపిఐ నాయకులు అజీజ్ అహ్మద్, లతీఫ్ అహ్మద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు గ్రామ దేవత, ఆదిపరాశక్తి, భక్తుల కొంగు బంగారమైన అంకమ్మ ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలోశరవేగంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం జరుగుతుంది. భక్తులు తమ వంతు సహాయ సహకారాలు, విరాళాలు విరివిగా అందజేస్తున్నారు. శనివారం పాకల శ్రీనివాసరావు ధర్మపత్ని పావని పునర్నిర్మాణం కొరకు రూ 5,116 లు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అంకమ్మ ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచి రాజు మురళీమోహన్, కోవూరు మాల కొండయ్య పాల్గొన్నారు.

నేడు వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంను పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నిర్వహిస్తున్నట్లు వైసీపీ పట్టణాధ్యక్షులు షేక్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8:30 గంటలకు జెండా ఆవిష్కరణ , కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొనాలని కోరారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు: ఈనెల 13వతేదిన జరుగుతున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు , ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు తన పై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టారని చెప్పారు. గత ఐదు నెలల నుంచి వివిధ రూపంలో ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటీ నుంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా వైసీపీ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. కందుకూరు నుంచి మార్పు ప్రారంభమైతుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువుకున్న యువత పెద్ద ఎత్తున్న మార్పు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం చెందిన కంచర్ల శ్రీకాంత్‌కు కందుకూరు నియోజకవర్గ ప్రజలు , ఓటర్లు మద్దతుగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ప్రజలల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కంచర్ల శ్రీకాంత్ గెలవటం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు సి.హచ్ శ్రీనివాస్‌లు , గోచిపాతల మోషే , దామా మల్లేశ్వరావు, చదలవాడ కొండయ్య , జనిగర్ల నాగరాజు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యతు: టిడిపి

విశాలాంధ్ర-కందుకూరు: ఈనెల 13వ తేదీ జరిగే తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న కంచర్ల శ్రీకాంత్ ను భారీ మెజార్టీతో గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నాలుగేళ్లుగా పట్టబద్రులకు, నిరుద్యోగులకు ప్రభుత్వం ఏమి చేయలేదని, టిడిపి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతిని కూడా తీసివేసిందని ధ్వజమెత్తారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని విమర్శించారు. ఈ నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా ప్రకటించారా, ఒక్క జాబ్ క్యాలెండర్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. పట్టబద్రులను ఓటు అడిగే హక్కు వైసిపికి లేదన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో క్రమం తప్పకుండా డీఎస్సీ ప్రకటించి వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులను చంద్రబాబు నాయుడు భర్తీ చేశారని గుర్తు చేశారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం రుణాలు ఇచ్చారని తెలిపారు. కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గొప్పగా చెబుతున్న వైసిపి ప్రభుత్వం ఎంతమందికి రుణాలు ఇచ్చారో చెప్పాలన్నారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, ముస్లిం మైనార్టీ వర్గాలను దగా చేశారని, వారికి ఉన్న మంచి పథకాలను కూడా తీసివేశారని విమర్శించారు. వైసీపీని గెలిపిస్తే పట్టబద్రుల సమస్యలు పరిష్కరిస్తామని కొత్త నాటకం ఆడుతున్నారని, ఈ నాలుగేళ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులను, టీచర్లను అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని, కనీసం ఒకటవ తేదీ జీతాలు కూడా ఇవ్వటం లేదని తెలిపారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే పట్టబద్రులు, ఉద్యోగులందరూ కంచర్ల శ్రీకాంత్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి కంచర్ల శ్రీకాంత్ అని, ఆయనను శాసన మండలికి పంపిస్తే పట్టభద్రుల పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రలోభాలకు ఓటర్లు లొంగవద్దని ఇంటూరి రాజేష్ విజ్ఞప్తి చేశారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి: ఎంపిపి

విశాలాంధ్ర-రాపూరు: సోమవారం జరిగే ఎంఎల్‌సి ఎన్నికల లో వైసపీ అభ్యర్థులైన పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్ సి అభ్యర్థిగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజయానికి రాపూరు ఎంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు పెంచలకోన దేవస్థానం చైర్మన్ చెన్ను తిరి పాల్ రెడ్డి, రాపూరు సొసైటీ చైర్మన్ చెన్ను

హాస్టల్ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - కావలి : హాస్టల్ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కావలి సహాయ బీసీ సంక్షేమాధికారి కే.సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక బీసీ బాలుర వసతి గృహం 1, 2 విద్యార్థుల తల్లిదండ్రులకు బీసీ బాలుర వసతి గృహం 1 వసతి గృహ సంక్షేమాధికారి అడపాల సాల్మన్ రాజు ప్రియ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెలవు దినములలో మీ స్వగ్రామము లకు రప్పించుకొనే పద్ధతి పూర్తిగా మానుకోవాలనన్నారు. వసతి గృహములలో చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నత స్థితిలో ఉన్నారని, అదేవిధంగా హాస్టల్ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అదేవిధంగా వసతి గృహ సంక్షేమాధికారులు, విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ ను తప్పకుండా పాటించాలని, 10వ తరగతి విద్యార్థులకు త్వరలోపబ్లిక్ పరీక్షలు జరుగునున్న సందర్భంగా ప్రతేక శ్రద్ధ తీసుకోవాలని, వంద శాతం ఫలితాలు సాధించాలని కోరారు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్ బాష మాట్లాడుతూ ఎక్కడ విద్య విరాజిల్లు తుందో, అక్కడ అభివృద్ధి తాండ విస్తుందని, విద్యార్థులు ఇష్టపడి కష్టపడి, బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. బీసీ బాలుర వసతిగృహం-2 సంక్షేమాధికారి బండి కోటి చలపతిరావు, కొండాపురం బీసీ బాలుర వసతి గృహ సంక్షేమాధికారి ఎం.రవికుమార్, వసతిగృహ సిబ్బంది పాల్గొన్నారు.భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, వైసీపీ మం డల కన్వీనర్ నల్లపడ్ల వెంకట రమణా రెడ్డి లు పార్టీ నాయ కులతో కలసి రాపూరు మం డలం లోని పలు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించా రు. ఈనెల 13వ తేదీ సోమవా రం తూర్పు రాయలసీమ పట్ట భద్రుల నియోజవర్గం తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి బలపరిచిన వైసీ పీ అభ్యర్థులైన పట్టభద్రుల ని యోజకవర్గానికి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయనియో జకవర్గానికి చంద్రశేఖర్ రెడ్డి ల కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వైసీపీ అభ్యర్థులని అఖండ మెజారిటీ తో గెలిపించాలని నమూనా బ్యాలెట్ కరపత్రాలను అందించి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో అఖిలవలస, గిలక పాడు, తుమాయి, గ్రామ సర్పం చ్ లు చెన్ను పెంచలరెడ్డి, కేతా అమరనాథ్ రెడ్డి, పైడిపూల చం ద్ర మోహన్,సిద్దవరం, రాపూరు బిట్ 2 లు, పొలంరెడ్డి పెంచల రెడ్డి, రేపూరు రామచంద్రయ్య, మండల కోఆప్షన్ సయ్యద్ సయాద్, గడ్డం సంజీవరెడ్డి, మూరం రెడ్డి మదు సూదన్ రెడ్డి బత్తిన వెంకటకృష్ణారెడ్డి మాలే పేట రమణారెడ్డి, సమయం ప్ర సాద్,కూనిపోగు కన్నయ్య, నల్ల వడ్ల రాధాకృష్ణారెడ్డి, అందేనా వెంకట రెడ్డి,దేశ భాస్కర్ రెడ్డి నాగభూషణం అందన శంకర్ నారాయణ రెడ్డి, బిల్లు వెంక టరత్నం, కేత జనార్దన్ రెడ్డి, మూరం రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ఆదాయం.8,84,363రూపాయిలు



విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండ లం లోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానంను దర్శించుకు నేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు వచ్చిన ఆదాయం 8,84, 363 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 4,250 రూపాయలు, కుంకు మార్చన ద్వారా 24,360రూ, తలనీలాల ద్వారా రూ 31,050రూ,వాహన పూజలద్వారా 1,900రూ,ప్రత్యేక దర్శనం ద్వారా 2,03,800 స్థల పురాణం ద్వారా 1,360రూ, రూము అద్దెలు ద్వారా 33,800రూ,కవర్లు ద్వారా 5,100 రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా1,81,655 రూపాయలు ,అన్న ప్రసాదాల ద్వారా 3,73,038 రూపాయలు ఇతర విరాళములు 18,050 రూపాయలు, వివాహాలు 6,000 రూ, మొత్తం 8,84,363రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.



మాలకొండ అన్నదాన క్షేత్రంలో మహిళలు స్వచ్ఛంద సేవలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రంలో ప్రముఖపుణ్యక్షేత్రంలో ఒకటైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం వివిధ రాష్ట్రాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమమొక్కలు తీర్చుకొంటున్నారు. ఈ దేవస్థానం లో దర్శనసేవలన్నీ ఒక శనివారం మాత్రమే ఉంటాయి అందువల్ల భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానంనకు వచ్చే భక్తులకు నిర్వాహకులు సేవలు అందిస్తుంటారు ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు వలేటివారిపాలెం మండలంనకు చెందిన మహిళ లు స్వచ్చందంగా సేవలు అందిస్తుంటారు శనివారం దేవ స్థానం లోని అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదానం వడ్డించడం కష్టమైన అంశం ప్రతి శనివారం స్వామి దర్శనానికి 10వేల మందికి పైగా భక్తులు స్వామిని దర్శించుకొంటారు.ఈ ఉచిత అన్నదాన సత్రంలో సుమారు 4వేల మందికి పైగా భక్తులకు ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 4గంటలవరకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమంలో మహిళలు స్వచ్చందంగా స్వామి సన్నిధిలో 10నుంచి 15మంది మహిళా సేవకులు ఉచితంగా సేవలు అందిస్తున్నారు. ఈ దేవస్థానం లో సన్నిధిలో స్వచ్చందంగా ఆధ్యాత్మిక చింతనతో వచ్చే సేవకులకు ఆలయకార్యనిర్వాహణాధికారి కె బి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు స్పందించి దేవస్థానంకు వచ్చే భక్తులకు మహిళా భక్తులు స్వచ్చందంగా సేవలు అందిస్తున్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తులు స్వాధీనం కమిటీ సభ్యుల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాలో వక్ఫ్‌బోర్డు కమిటీ ఇటీవల ఏర్పాటయ్యింది.కమిటీచైర్మన్ గా మీరా తన వంతు గా బాధ్యతలను నెరవెరుస్తూ జిల్లాలో ఎక్కడైతే వక్ఫ్‌ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయో వాటన్నింటిని తిరిగి వక్ఫ్ శాఖా స్వాధీనం చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేప ట్టారు.అందులో భాగంగా మొదటి ఘన విజయాన్ని సాధించారు.ఎన్నో ఏళ్లుగా నెల్లూరు నగరములోని స్థానిక పెద్దబజార్ అబ్బాసలీఖాన్ మసీదుకు సంబంధించిన వక్ఫ్‌శాఖకు చెందిన కోట్ల రూపాయల విలువ కలిగిన స్థలం అన్యాక్రాంతం కావడముతో,ఆ భూమికి సంబంధించిన సరైన ఆధారాలను న్యాయస్థానానికి అందించారు .వక్ఫ్‌అధికారులు,జిల్లా కమిటీ సమన్వ యముతో విధులు నిర్వహించి,ఆ భూమిని తిగిరి వక్ఫ్ బోర్డు శాఖ స్వాధీనంచేసుకునేలా న్యాయ స్థానం నుంచి ఆదేశాలను తెచ్చారు.ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఖాదర్ బాషా ఆదేశాలతో,జిల్లావాక్ఫ్ బోర్డు ఛైర్మన్ మీరా,నగర డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్,వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ అహ్మద్ బాషా,కమిటీ సభ్యులు, కార్పొరేటర్ కరీముల్లా,మత పెద్దలు,ముస్లీం సోదరులతో కలిసి ఆ భూమిని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్,వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మీరా మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైతే వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయో, వాటన్నింటిని గుర్తించి,ప్రభుత్వ సహాయ సహకారాలతో, రాష్ట్ర వక్ఫ్ బోర్డు కమిటీ సూచనలతో,న్యాయస్థానాలను సైతం ఆశ్రయించి, వాటన్నింటిని తిరిగి వక్ఫ్ శాఖా స్వాధీనంచేసుకునేలా ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామన్నారు.ఎ.పి.ప్రభుత్వం ఆదేశాలతో,ఆదాయములో లేని మసీదులలో పని చేయుచున్న ఇమాములు,మౌజానులకు నెలనెలా గౌరవ వేతనం చెల్లించాలనే ఆదేశాలను ప్రభుత్వం అందించి ఉందని,కావున ఇంతవరకు నమోదు కానీ మసీదులకు సంబంధించి మస్జీదు బ్యాంకు ఖాతా,దాని సంబంధిత పత్రాలతో పాటు,నెల్లూరుజిల్లా వక్ఫ్ బోర్డు కార్యా లయంలో అందజేయాలని కోరారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం

విశాలాంధ్ర-కందుకూరు:మండలం కోవూరులో గ్రామం లో జరిగిన వలేటి మాల్యాద్రి(లేట్), ధనమ్మ దంపతుల కుమారుడు కార్తీక్, పావని వివాహానికి టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డేళ్ల రవిచంద్ర, ముప్పాళ్ళ శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వైసీపీతో పోటీకి పార్టీలు భయపడుతున్నాయి: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు :ఈనెల 13న జరిగే శాసన మండలి ఎన్నికల్లో వైసిపి అభ్య ర్థులపై పోటీ చేసేం దుకు ఇతర పార్టీలు భయ పడుతు న్నా యని రాష్ట్ర వ్యవసా య, సహకార, మార్కె టింగ్, ఫుడ్ ప్రాసెసిం గ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బ్రహ్మదేవుని పంచాయతి లింగాయపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వైసిపి శాసనమండలి సభ్యులకు ఓటర్లు ఓట్లు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇతర పార్టీలు ఒంటరిగా తమ అభ్యర్థులపై పోటీ చేసేందుకు చేసిన సవాలును స్వీకరించే పరిస్థితుల్లో లేవన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఏకమై తమ అభ్యర్థులపై పోటీ చేస్తున్నా యన్నారు. గత శాసనమండలి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేయలేదని అయితే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేశామన్నారు. అయితే ఈసారి తమ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందన్నారు. ఇప్పటికే టిడిపి రెండవ ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని, పిడిఎఫ్ కూటమి, రెండవ ప్రాధాన్యత ఓటును టిడిపి బలపరిచిన అభ్యర్థులకు వేయాలని ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. పట్టభద్రుల నియో జకవర్గం నుండి పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని పట్టభద్రులు ఒకటవ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటిసి బందెల వెంకటరమణయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ, సర్పంచి సుధాకర్, నాయకులు సుబ్రహ్మణ్యం, జమీల్ భాష, బషీర్, మస్తాన్, సర్పంచులు జనార్దన్ రెడ్డి, ఆలపాక సీనయ్య పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పాలన కరోనా కంటే ప్రమాదకరం:ఆలపాటి, అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నారాయణ మెడికల్ కళాశాల నందు సంస్థ లో పని చేస్తున్న పట్టభద్రుల ఓటర్ లతో విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.మీరందరూ రాష్ట్రం లో భాగమని, రాష్ట్రం ఏం అయితే మనకేం అన్న భావన ఉండకూడదని, రాష్ట్ర భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని, బాధ్యత గా వ్యవహరించాలని అన్నారు.విభజించు పాలన అన్న చందంగా జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, అమ్మ ఒడి పేరుతో ఒకే ఇంట్లోని ఇద్దరు పిల్లల్ని విడగొడుతున్నారని అన్నారు.మద్యం దుకాణాల ద్వారా 40 వేల కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం కళ్లు మూసుకుని చూస్తుందని, అన్నారు.యథా రాజా తథా ప్రజా అన్న చందంగా స్థానిక ఎమ్మెల్యేలు కూడా జగన్ మోహన్ రెడ్డి బాటలో అరాచకాలు సృష్టిస్తున్నారని, ప్రజా సంపదలు దోచుకుంటున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూజగన్ మోహన్ రెడ్డి పాలన కరోనా వైరస్ కంటే అత్యంత ప్రమాదకరమైనదని, దీన్ని నియంత్రించకపోతే, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మనందరం కలిసి మెలిసి పని చేస్తేనే దానిని నియంత్రించగలమని, ఎమ్మెల్సి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించి 2024 లో జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు రెఫరెండం గా మార్చాలని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గెలిచినంత మాత్రాన జగన్ మోహన్ రెడ్డి గద్దె దిగడని, కానీ, తప్పు చేస్తే ప్రజలు బుద్ధి చెప్తారన్న విషయం వారికి అర్థం కావాలని, గుణపాఠం కావాలని తెలిపారు.. రాజధాని ని నిర్మించలేని రాజు రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారని, రాష్ట్ర ప్రజల పై అప్పు భారాన్ని మోపారే కానీ, రాష్ట్రానికి సంపద సృష్టించలేదని అన్నారు. టిడిపి అభ్యర్థి విద్యావంతుడని, వైసీపీ అభ్యర్థి నేర చరిత్ర కలిగిన వ్యక్తి అని టీడీపీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, మాజీ కార్పొరేటర్ రాజా నాయుడు, కనపర్తి గంగాధర్ పాల్గొన్నారు.

యాదవ్ భవన్ భూమి పూజను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు: నెల్లూరులోని గొలగమూ డి రోడ్డు కొండాయపాలెం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవ్ భవన్ కు ఆదివారం భూమి పూజ కార్యక్రమం చేస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపా రని కందుకూరు మండలం కాకుటూరు మాజీ సర్పం చ్ కాపులూరి మురార్జీ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9.30 నుండి10.30 లోపు జరుగుతుందని చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం లోని అన్ని రాజకీయ పార్టీలు ,వ్యాపారస్థులు,ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు ,మాజీ మంత్రి నెల్లూరు శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,తెలుగుదేశం పార్టీ నాయకుడు బీదా రవి చంద్ర ,నెల్లూరు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ , నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మరియు వివిధ రాజకీయ, వ్యాపార,ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - కావలి : తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులుగా ఉన్న వారిని గెలిపిం చాలని కావలి ఎమ్మెల్యే రామిరె డ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పట్టబద్రుల అభ్యర్థి పెర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాద్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, తాళ్లూరి ప్రసాద్ నాయుడు, మద్దిబోయిన వీర రఘు, జంపాని రాఘవులు, కుందుర్తి సీనయ్య, అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కాగితాలపూరులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-మనుబోలు: తూర్పు రాయలసీమ పట్టభద్రులు (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాంప్రసాద్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాకితాలపూరు సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు వైసీపీ నాయకులు గుమ్మా రవీంద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు కాగితాల పూరు గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు పట్టభద్రుల ను సంప్రదించి వైసీపీ గెలుపునకు, రాష్ట్ర అభివృద్ధికి సహకరిం చాల్సిన అవసరం కర్తవ్యం మనమందరం మీద ఉందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జరగబోవు ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ కి ప్రచారం సందర్భంగా వైసీపీ బలపరిచిన అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్మాష్ రాకెట్ టీమ్‌కు ఎంపీపీ వితరణతో దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు: కోవూరు పట్టణం లో ఉన్న, మండలం ప్రజా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ఉన్న స్మాష్ రాకెట్ జిల్లా టీమ్ కు స్థానిక ఎంపీపీ, పార్వతి వితరణ తో ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ శ్రీలత, పాల్గొన్నారు.

పేర్నాటి, గెలుపుకు ఆవుల వాసు ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసిపి బల పరిచిన అభ్యర్థి, పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డి గెలుపు కోసం, కోవూరు నియోజకవర్గం వర్గం, యువజన విభాగం కమిటీ సభ్యులు, మత్స్య కార నేత ఆవుల వాసు నేతృత్వంలో ఎన్నికలు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఈయనతో పాటు, రామచంద్రపురం గ్రామ సర్పంచ్, కరిపింగారి శ్రీనివాస్‌లు, మత్స్య సొసైటీ రాష్ట్ర డైరెక్టర్ తిరుపతి, పామంజి జయరామయ్య, వావిలి ప్రసాద్, పురిణి వెంకటేశ్వర్లు కార్యకర్తలు, గృహ సారథులు, పాల్గొన్నారు.

అదుపు తప్పి బోల్తా పడిన బైక్ - ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల లోని రాపూరు పెంచల కోన హైవే రోడులో గుండవోలు మలుపు వద్ద ప్రొద్దుటూరు కు చెందిన ఇద్దరు యువకులు బైక్ పె రాపూరు కు వస్తు గుండవో లు మలుపు వద్ద రాత్రి 9 గంట లకు మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తా పడడంతో వాహన దారు లైన ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. అందులో ఒకరి తీవ్ర గాయలు కావడంతో 108 లో రాపూరు ప్రభు త్వ వైద్య శాలకు తరలించి నట్లు సమాచారం. వివరాలు తెలియాల్సి వుంది.

పేర్నాటి విజయానికి పూండ్ల అచ్యుత్ ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు: వైసిపి బలపరిచిన, పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, అభ్యర్థులు అయిన, పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డి, పర్వత రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి ల విజయం కోసం కోవూరు ఎఎంసి మాజీ చైర్మన్, పూండ్ల అచ్యుత్ రెడ్డి నాయకత్వం లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, నవీన్ రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు , పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని చుండి ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థు లకు త్వరలో జరగబోవు 10వ తరగతి , ఇంటర్మీడియేట్ ప్రథమ , ద్వితీయ సంవత్స రం పరీక్షలు సందర్భంగా చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ ఆధ్వర్యం లో పాఠశా ల ఉపాధ్యాయులు కలిసి పాఠశాల లో ఏర్పాటు చేసిన హాల్ టికెట్లు పంపిణీ కార్యక్ర మంలో పోలినేనిపాలెం10వ వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి ఆంజనేయులు పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు 76 మంది, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్స రం విద్యార్థులు 114 మంది విద్యార్థుల కు (ప్యాడ్లు) అట్టలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం తోటి లక్ష్యసాధన కోసం ప్రయత్నం చేసుకున్నప్పుడే మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశయం నెరవేరుతుందని, ఆదిశగా ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని అన్నారు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు హాజరు కావాలని, మీ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ ఎండ్లూరి ఆంజనేయులు ను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఎండ్లూరి వీరాంజనేయులు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 13న తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ కు జరిగే శాస మండలి ఎన్నికల్లో టిడిపి బలపరిచిన పట్టభద్రుల నియో జకవర్గ అభ్యర్థి అయిన కంచర్ల శ్రీకాం త్, ఉపాధ్యాయ నియోజకవర్గ నుండి పోటీ చేస్తున్న రమణారెడ్డిని ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓటర్లను కోరారు. శాసనమండలి ఎన్నికల ప్రచారం శనివారంతో ముగియడంతో చివరి రోజున ముత్తుకూరు మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచర్ల శ్రీకాంత్ అమెరికాలో స్థిరపడి తిరిగి స్వదేశానికి వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తికి పోటీగా వైసీపీ అభ్యర్థి అయిన పేర్నటీ శ్యాం ప్రసాద్ రెడ్డి 2014 ఎన్నికల్లో చీప్ లిక్కర్, కల్తీ మద్యం గోవా నుండి తెప్పించి సర్వేపల్లి నియోజకవర్గంలో ఓటర్లకు పంపిణీ చేసి కొందరు చనిపోయిన దానికి కారకుడయ్యారన్నారు. రెడ్ శాండ్, డ్రగ్ మాఫియా, లిక్కర్ మాఫియా అయిన శ్యాం ప్రసాద్ రెడ్డి కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడైన అనుచరుడు అన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేయ వద్దని, అలా చేస్తే రాష్ట్రం మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. పట్టభద్రులైన వారు చదువుకున్నవారిని రాష్ట్ర పరిస్థితులు పూర్తిగా అవగాహన కలిగి ఉన్నారని ప్రతి ఒక్కరూ మంచి చెడు ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరిచేందుకై, భావితరాలకు మంచి చేసే ఆలోచనతో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి రమణారెడ్డి పోటీ చేస్తున్నాడని నేడు ఉద్యోగులు తమ సరెండర్ లీవులు పెట్టుకుంటే దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఉపాధ్యాయులకు చెల్లించిన దాఖలు లేవన్నారు. గడచిన నాలుగేళ్లలో రాష్ట్రం అప్పులు, అరాచకాల పాలు అయిందన్నారు. ఎన్నికల్లో అవినీతి డబ్బు పంపిణీ చేసి ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలన్న పంతంతో ఓట్లకు డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని వైసీపీ అభ్యర్థులు చేపట్టారన్నారు. అలాగే మొదటి ప్రాధాన్యత ఓటును తమ అభ్యర్థులకు వేసి రెండవ ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులకు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పంతాని మురళీధర్, జిల్లా కార్యదర్శి బొమ్మ సురేంద్ర, టిడిపి మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులుఏడుకొండలు, మల్లికార్జున యాదవ్, ముని రెడ్డి, నరసారెడ్డి, మునుకూరు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

13న ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని భారత ఎన్నికల సంఘం ఆదేశం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్‌బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:13వ తేదీన జిల్లాలో చిత్తూరు-నెల్లూరు-ప్రకాశం పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజక వర్గాలకు ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఆ రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో జిల్లాలోని ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఇతర సంస్థలు వారి పరిధిలో పనిచేస్తు ఎమ్మెల్సీ నియోజక వర్గాలకు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న ఉద్యోగులు, కార్మికులకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా అవసరం మేరకు ఆలస్యంగా కార్యాలయాలకు రావడానికి అనుమతులు, షిఫ్టుల సర్దుబాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు వీలుగా ఈనెల 13వ తేదీన ప్రత్యేక సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్) మంజూరు చేయాలని భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

గోవిందరాజుపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి మద్దతుగా వైసీపీ నాయకులు ,
- సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం జట్ల కొండూరు పంచాయతీ గోవింద రాజుపురం గ్రామంలో శనివారం వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో ఇంటిం టికి వెళ్లి తొలి ప్రాధాన్యత ఓటును మంచి మనసున్న , విద్యా వంతుడు నిత్యం ప్రజా శ్రేయస్సుకు పాటు పడే పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్ , గుత్తికొండ బ్రహ్మయ్య , మాడా రామకృష్ణ, మాడా బ్రహ్మయ్య, మాడా ధనుంజయ్య, కంటే రవి, మల్లిఖర్జున్, అందేసుబ్బరాయుడు, పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ ను తనిఖీ చేసిన తహశీల్దారు ఎస్ఐ

విశాలాంధ్ర- మర్రిపాడు: మండల కేంద్రం లోని స్థానిక హై స్కూలులో ఈ నెల 13 వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సంద ర్భంగా శనివారం తహశీల్దారు హేమంత్ కుమార్, ఎస్సై విశ్వనాథరెడ్డి పోలింగ్ స్టేషన్ను తనిఖీ చేశారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తహశీల్దార్ హేమం త్ కుమార్ తెలిపారు. ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక పోలింగ్ స్టేషన్ ను సందర్శించామని చెప్పారు. పోలింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేంద్ర విఆర్వోలు రాజా, హజరత్ పాల్గొన్నారు.

నేటి నుండి 58వ బిక్షాటనా పూర్వక త్యాగరాజ ఉత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు నెల్లూరు నగరంలోని టౌన్ హాలులో బిక్షాటన పూర్వక త్యాగరాజ సంస్మరణ మహోత్సవం నిర్వహిస్తారని నిర్వాహ కులు వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ ఎనమంద్ర నాగదేవి ప్రసాద్ తెలిపారు నెల్లూరు టౌన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ తేదీ ఉదయం ఏడు గంటలకు త్యాగరాయ నగర్‌లోని త్యాగరాజ స్వామి దేవస్థానం వద్ద నుండి ఊరేగింపుగా బయలుదేరి టౌన్ హాల్ కు చేరుకుంటా రన్నారు. ఈ వారం రోజులు ప్రతిరోజు సాయంత్రం ప్రముఖ సంగీత విద్వాం సులచే సంగీత కచేరీలు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం హరికథా కాలక్షేపాలు ఉంటాయని, స్థానిక శాస్త్రీయ సంగీత విద్వాంసులచే ఈ వారం రోజులు సంగీత మహోత్సవాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్య క్షులు అన్నవరం సత్యనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సభ్యులు డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్, చతుర్వేదుల రామచంద్రయ్య, యద్దనపూడి ధనుంజయ, దూబ గుంట ప్రభాకర్, కనుపర్తి పద్మావతి, విసుబ్బునారాయణ, దుర్భజనార్ధన్, కేడి కృష్ణకుమార్ పాల్గొన్నారు.

కంచర్ల శ్రీకాంత్ గెలుపు తథ్యం

ధీమా వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- మర్రిపాడు: తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపు తథ్యమని మర్రిపాడు మండల టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కంచర్ల శ్రీకాంత్ తరుపున గత పది రోజులుగా టిడిపి నాయకులు మండల వ్యాప్తంగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటర్ల నుంచి మంచి స్పందన లభించిందని వారు వెల్లడించారు. శనివారం మర్రిపాడు లోని టీడీపీ మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు స్వగృహం లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత ఉందని ఈ ఎన్నికల ప్రచారంలో బయట పడిందన్నారు. ఓటు వేసేటప్పుడు గ్రాడ్యుయేట్ లు ఆలోచించి ప్రలోభాలకు అవకాశం లేకుండా ఓటు వేయాలని, అలాగే మీడియా సహకారం అవసరమని మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని గ్రాడ్యుయేట్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించి కోరడం జరిగిందన్నారు.ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటర్లు గట్టి బుద్ధి చెప్పాలన్నారు.వైసీపీ ప్రభుత్వం లో ప్రజలకు, ఉపాధ్యాయులకు చేసింది ఏమీ లేదని స్పష్టం చేశారు. హామీలు ఇచ్చారు గానీ నెరవేర్చిన దాఖలాలు జగన్ కి లేవన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజల్లో ప్రజా వ్యతిరేకత మొదలైందని, రానున్న రోజుల్లో పతనం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గాలిబోయిన లక్ష్మినరసయ్య, నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు, పాలెం పోలయ్య, క్రావుల శ్రీనివాసులు, ఆరికట్ల పుల్లయ్య,విజయ్ కుమార్ రెడ్డి, సురేష్, చంద్రబాబు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అశ్లీలత చిత్రాలలపై చర్యలు తీసుకోవాలి

యువజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోషల్ మీడియాలో వస్తున్న అశ్లీలత పై ప్రభుత్వం చర్య తీసుకోక పోతే ముఖ్యంగా విద్యార్థులు యువకులు ప్రమాదం ఉందని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సంతపేట లోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూసోషల్ మీడియాలో అశ్లీలత పెరిగిపోయిందని, ఫేస్బుక్ ఓపెన్ చేస్తే బూతు పురాణాలు దర్శనమిస్తున్నా యాని అశ్లీలత పై యువత పోరాడాలని పిలుపు నిచ్చారు.త ఈరోజు ఎక్కువ యువత ఫేస్బుక్ కి ఆకర్షితులై జరిగే అనర్థాలకి. కారణమవుతున్నారన్నారు. యువతని చెడు మార్గానికి బానిసలు అవుతున్నారు. నేడు సమాజంలో జరుగుతునన్న అశ్లీలత, మానభంగాలు, మహిళలపై అత్యాచారాలు వంటి ఘటనలకు కారణం అన్నారుఉ. ఈ అశ్లీల మైన సోషల్ మీడియానే అని ఆయన ఆరోపించారు. యువతని చెడుదారి నుంచి రక్షించాలని ఫేస్బుక్ సోషల్ మీడియాలో వచ్చే కొన్ని యాడ్స్ యాపులు దాన్ని తక్షణమే బ్యాన్ చేయాలని అదేవిధంగా ఆన్లైన్ షాపింగ్ ఆన్లైన్ షాపింగ్ లో యువతను ఏ వస్తువు బటన్ నైపులు గాని కత్తులు గాని ఇలాంటి చూసి ఆన్లైన్ యాప్ ద్వారా తెప్పించుకునే విధంగా ఆన్లైన్ షాపింగ్ ఉందని, వీటన్నిటి పైన యువత భవిష్యత్తును ఆలోచించి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు గౌస్ బాషా, బాదుల్లా షబ్బీర్, మధు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

విశాలాంధ్ర-లింగసముద్రం :విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదం డ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలి తహశీల్దారు సుధాకర్ రావు మంచి నడవ డిక, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు సాధించాలని ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా తహశీల్దారు ఎం వి కె సుధాకర్ రావు ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించి భవిష్యత్తు గురించి ఆలోచనలు రేకెత్తించే విధంగా మాట్లాడారు. తహశీల్దారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే పాఠశాలకు ఉపాధ్యాయు లకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు హాజరైతే మంచి ఫలితా లు వస్తాయని అధైర్య పడకుండా పరీక్షలు హాజరై ఫలితాలు సాధిం చాలని సూచించారు. ఎస్సై మాట్లాడుతూ మంచి నడవడిక, క్రమ శిక్షణ విద్యపై మక్కువ ఏ విద్యార్థిని నైనా ఉన్నత స్థానానికి తీసుకెళ్తాయన్నారు. ఆ విధంగా విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేర్నాటి విజయానికి వైసీపీ నాయకుల ప్రచారం

విశాలాంధ్ర-మనుబోలు: వైసిపి బలపరిచిన పట్టభద్రుల ఉపాధ్యా యుల, ఎమ్మెల్సీ అభ్యర్థులైన పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డి ,పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ల విజయం కోసం వైసీపీ నాయకులు ముమ్మరంగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13 వ తేదీన జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలకు పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని, చంద్రశేఖర్ రెడ్డి పర్వత రెడ్డి ని వైసీపీ తరపు అభ్యర్థులుగా నియమించారు. సర్వేపల్లి శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశం మేరకు గుండాల ఆది నారాయణ, జానకి రామ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు పట్టభద్రులను, ఉపాధ్యాయులను సంప్రదించి వారి అమూల్యమైన ఓటు ని వైసీపీకి వేసి అఖండ మెజారిటితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, చేగువేరా ఫౌండేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి..

ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-మనుబోలు: ముఖ్య మంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలపరచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయు లు, పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికలో గెలి పిం చాలని ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, పట్ట భద్రుల ఎన్నికల్లో అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ,వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చెరుకుమూడీ ,ముద్దు మూడీ గ్రామాల్లో ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి ఈనెల 13వ తేదీ జరుగునున్న ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థుల పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేర్నాటీ శ్యాం ప్రసాద్ రెడ్డికి మీ అమూల్య మైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కరీముల్లా, మనుబోలు మండల కో ఆప్షన్స్ సభ్యులు షేక్ నాగూర్ భాషా, కసుమూరు పెంచలయ్య, వెంకట సుబ్బయ్య, మస్తాన య్య , వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ని గెలిపించండి: టిడిపి

విశాలాంధ్ర- ఉదయగిరి: మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చందాల అన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలన్న ఈ ప్రాంత వాసి ఎల్ సి రమణారెడ్డిని గెలిపించాలని బండగనిపల్లి సర్పంచ్ లక్కు రవణమ్మ తనయుడు రవీంద్రా రెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 9 సంవత్స రాలు ఉద్యోగాన్ని త్యాగం చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించేందుకు నేనున్నానని రావడం అభినందనలు మని అన్నారు. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలిపారు. 39 యూనియన్ల టిడిపికి మద్దతు తెలిపినందుకు ఆయా పార్టీల నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుం టున్నానని అన్నారు. సోమవారం జరగనున్న ఎన్నికల్లో ఎల్సి రమణారెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు లో ఉం టుందని ఎస్పీ విజయ రావు తెలిపారు. సెక్షన్ 144 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 14వ తేదీ సాయంత్రం 4 వరకు ఉంటుంది. ప్రజలు గుమి కూడ రాదని ఆదేశాలు జారీ చేశా రు. అతి క్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు వారికి ప్రతి ఒక్కరూ సహక రించాలని ఎస్పీ కోరారు.

పరిహారం చెల్లించకుండానే పొలాన్ని తీసుకుంటారా?

రైతుల ఆందోళన

విశాలాంధ్ర -జలదంకి: జలదంకి బైపాస్ రోడ్డుకు భూములు కోల్పోయిన రైతన్నలకు ఇద్దరికీ పరిహారం ఇవ్వకుండానే రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై రైతన్నలు నిరసన వ్యక్తం చేసిన సంఘటన చోటు చేసుకుంది. ముప్పరాజు వెంకటేశ్వర్లు గోసు రమేష్ లకు చెందిన భూమి బైపాస్ రోడ్డు నిర్మాణంలో పోయింది. బైపాస్ రోడ్డుకు అవసరమైన భూమిని అధికారులు సేకరించి నగదు అందజేశారు. అయితే ఈ ఇద్దరి రైతులకు చెందిన భూమి చుక్కల భూమి అంటూ ప్రభుత్వ అధికారులు పరిహారం ఇప్పటికీ చెల్లించలేదు. గోసు రమేష్ కు చెందిన భూమి 18 సెంట్లు రోడ్డుకు పోయింది. ముప్పరాజు వెంకటేశ్వర్లు చలమయ్యలకు చెందిన పొలం 51 సెంట్లు రోడ్డుకు పోయింది. తమకు పరిహారం ఇవ్వాలంటూ ఈ రైతన్నలు తమ వద్ద ఉన్న ఆధారాలతో ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నారు. శుక్రవారం రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ జెసిబిలాతో గట్లు తొలగించే కార్యక్రమం మొదలుపెట్టారు. తమకు పరిహారం ఇవ్వకుండానే పనులు నిర్వహించవద్దంటూ ఆ రైతన్నలు కాంట్రాక్టర్ కు విన్నవించు కున్నారు. ఈ విషయం జలదంకి తహశీల్దార్ కు రైతన్నలు తెలియజేసి నష్ట పరిహారం చెల్లించి తమ పొలాన్ని రోడ్డు నిర్మాణానికి తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు జిల్లా వైసిపి సాంస్కృతిక శాఖ విభాగ అధ్యక్షు లుగా నియమితులైన నెల్లూరు నారాయణ బాబు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 సంఘాల భాస్కర్ డాన్స్ మాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, సెక్రటరీ కోదండపాణి, చిట్టిబాబు, కంచి జనార్ధన్, కరిముల్లా , రమణయ్య, విజయ్ , వెంకీ ఇతర కళాకారులు పాల్గొన్నారు.

బ్రాందీ షాపుల సీజ్



విశాలాంధ్ర-ఉదయగిరి: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బ్రాందీ షాపులకు సీలు వేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ చక్రధర్ బాబు ఎస్పీ విజయ రావు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు బ్రాందీ షాపులలో ఎలాంటి మద్యం విక్రయాలు జరగకుండా సీల్ వేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం కలిగిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర- ఉదయగిరి: మండలంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రచారం ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ముగిసినప్పటికీ అధికార పార్టీ నాయకులు సాయంత్రం ఏడు గంటల వరకు ప్రచారం నిర్వహించిన వైసీపీ, తెలుగుదేశం నాయకులు హోరాహోరీగా మండలంలో తమ తమ పార్టీలు బలపరిచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం చేకూర్చాలని ఇంటింటికి తిరిగి ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. వైసిపి పార్టీ నుంచి మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం నుంచి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మండల కన్వీనర్ బయన్న ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో ప్రచారం నిర్వ హించారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు రకరకాలుగా ప్రలోభాలకు గురి చేయ డంతో పాటు విశ్వసనీయ సమాచారం మేరకు ఉపాధ్యాయ ఓటును 2000 నుంచి 5000 వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. పట్టభద్రులకు 2000 నుంచి 3000 రూపా యలకు ముట్ట చెబుతున్నట్లు సమాచారం. ఇంకా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రచారం ప్రలోభాలకు గురి చేస్తుండటంతో పలువురు బహిరంగంగా విమర్శి స్తున్నారు. ఇరుపాటిలవారు బహిరంగం గా ఓటర్లను ప్రలోభ పెడుతున్నా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కన్నుల పండువగా పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో స్వ యంభువుగా వెలసి భక్తుల ఆ రాధ్యదైవంగా వెలు గొందుతున్న పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం పండితులు నాగ రాజు స్వామి వేద మంత్రా లతో అంగ రంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణం మండపం లో నిర్వ హించారు. శనివారం ఉదయం 5 గంటలకు స్వామి వారికి ప్రధాన అర్చకులు సీతా రామయ్యస్వామి, పెంచల పెంచలయ్య స్వామి, అర్చకులు శశిస్వామి, త్రినాథ్ స్వామి, నాగ రాజు స్వామి, వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వా మి, సాయి స్వామి,వర్ధన్ స్వామి తదితర అర్చకుల, పండి తుల వేద మం త్రల నడుమ స్వా మి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలలో స్వామివారిని భక్తు లు నేత్రా నందంగా, నయనా నందకరంగా దర్శించుకు న్నారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కళ్యాణ మండ పం లో మేళతాళల మధ్య పండితు ల వేద మంత్రాల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని నయ నానందకరంగా భక్తులు దర్శిం చు కో న్నారు.సాయంత్రం దీపాలం కర ణ సేవ,స్వామికి తిరుచ్చి ఉత్సవం అంగరంగ వైభవంగా అలయ పాలక వర్గ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, అసిస్టెంట్ కమీ షనర్ , కార్యనిర్వహణ అధికారి జనార్ధనరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వ హించారు. వచ్చిన భక్తులకు అన్ని సౌక ర్యాలను కల్పించారు.

పోలీసుల నిర్లక్ష్యం, బలి కాబోయిన అచ్చి ఈశ్వరయ్య ప్రాణం..!

విశాలాంధ్ర-నెల్లూరు: 'మా కుటుంబానికి ప్రాణ నష్టం జరిగితే ఆ నలుగురే కారణం ..' అని అచ్చి ఈశ్వరయ్య పేర్కొన్నారు. సౌతమోపూరు, నెల్లూరు రూరల్ గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని సజ్జాపురం చెరువు ఫసలి నెంబర్ 1431-32 అచ్చి ఈశ్వరయ్య లీజుకు తీసుకున్నాడు. చెరువుకు పెట్టుబడి సరిపడినంత తన వద్ద లేకపోవడంతో, రాపూరు ప్రసాద్(వడ్లపూడి గ్రామం), అచ్చి శ్రీరాములు, అచ్చి అనంతయ్య, రాపూరు గోపాల్ వద్ద అప్పుగా కొంత సొమ్మును తీసుకున్నాడు. ఈశ్వరయ్య పేరుతో ఉన్న సోమయాజుల చెరువును కాజేయాలని ఉద్దేశంతో ఆ నలుగురు వ్యక్తులు ఈశ్వరయ్యను వెంటనే మా సొమ్ము ఇవ్వాలని డిమాండ్ చేశారు, వెంటనే ఈశ్వరయ్య చెరువు చేపలు పట్టిన వెంటనే మీ సొమ్మును తిరిగి ఇచ్చేస్తానని తెలపడం జరిగింది. ఈశ్వరయ్య తన కుమారుడు శివ చేపల చెరువు మీదకు కాపలాకు వెళ్లి అర్ధరాత్రి సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా రాపూరు.ప్రసాద్,అచ్చి శ్రీరాములు, అచ్చి అనంతయ్య, రాపూరు గోపాల్ అనే వ్యక్తులు కొంతమంది గుర్తు తెలియని రౌడీ మూకలను వెంట వేసుకుని ఈశ్వరయ్యను శివాను కత్తులతో దాడి చేయగా ప్రాణభయంతో భయభ్రాంతులకు గురై తప్పించుకున్నాడు. అచ్చి ఈశ్వరయ్య శివకు ప్రాణ రక్షణ కల్పించాలని ఈనెల 6 సోమవారం నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందించారు. పోలీసులు ఫిర్యాదును పట్టించుకోకపోగా, సౌతమోపూర్ గ్రామానికి చెందిన చెవిరెడ్డి దయాకర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోలీసులు వద్దకు పోవలసిన అవసరం లేదని, తాను మీ సమస్య పరిష్కారం చేస్తానని చెప్పిన ఆ పెద్దమనిషి న్యాయం చేస్తాడేమో అనుకున్న ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు కుమారుడు భార్య ప్రభావతి, కటికి చీకటైన ప్రదేశంలోకి రమ్మని పిలిపించి, మాట్లాడుతుండగా అచ్చి శ్రీరాములు అనే వ్యక్తి చాకుతో ఈశ్వరయ్య ను మెడపై దాడి చేయగా తప్పించుకునే ప్రయ త్నంలో కంటి పై కత్తి పోటు తగలడంతో బాధితుడు పడిపోవడంతో బాధితుడు పై అచ్చి అనంతయ్య, రాపూరు గోపాల్ కర్రలతో కొట్టి పడే శారు. అది గమనించిన గ్రామ స్తులు ఎదుర్కోవడంతో అంతటితో ప్రమాదం సద్దుమణిగింది. పడిపోయిన ఈశ్వరయ్యను తన భార్య కుమారుడు ఆటోలో జి జి హెచ్ కు తరలించుకుని వెళ్లారు. బాధితుడు కి సెంటీ మీటర్లు తెగిపోయి రక్తం కారి పోవడంతోట కుడి చేయి చాతి భాగాన రెండు ఫ్రాక్చర్స్ డ్యామేజ్ కావడంతో నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్ధారించిన డాక్టర్లు హాస్పిటల్లో చికిత్స నిమిత్తం జాయిన్ చేసుకున్నారు.

పోలీసుల నిర్లక్ష్యమే తృటిలో తప్పిన ప్రాణహాని

అనంతరం అచ్చి, ఈశ్వరయ్య మాట్లాడుతూ నాకు ప్రాణహాని ఉందని నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పుడు ఆ నలుగురును మందలించివుంటే ఇంత ప్రమాదం జరిగి ఉండేది కాదని, నేను చెరువును వదులుకునే ప్రసక్తే లేదని నాకు నా కుటుంబానికి ఎటువంటి ప్రాణహాని కలిగిన రాపూరు ప్రసాద్, అచ్చి శ్రీరాములు, అచ్చి అనంతయ్య, రాపూరు గోపాల్ అనే వ్యక్తులే కారణమని వాంగ్మూలం ఇచ్చారు. దయచేసి జిల్లా ఎస్పీ నాపై దయవుంచి నాకు న్యాయం చెయ్యాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

విద్యావంతులందరూ కలిసి వైసీపీని ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు

విశాలాంధ్ర - కావలి : విద్యావంతులందరూ కలిసి వైసీపీని ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. శనివారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఇన్చార్జిలు, ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి సుబ్బానాయుడు ఎన్నికల దిశా నిర్దేశం చేశారు. ఈనెల 13వ తేదీ జరిగే తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న కంచర్ల శ్రీకాంత్ ను భారీ మెజార్టీతో గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. పట్టబద్రులకు, నిరుద్యోగులకు ప్రభుత్వం ఏమి చేయలేదని, టిడిపి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతిని కూడా తీసివేసిందని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను నిలువు నా మోసం చేశారని విమర్శించారు. పట్ట భద్రు లను ఓటు అడిగే హక్కు వైసిపికి లేద న్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే పట్టభ ద్రులు, ఉద్యోగు లందరూ కంచర్ల శ్రీకాంత్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం బూత్ ఇంచార్జ్ లకు, బూత్ ఏజెంట్లుగా వ్యవహరించే వారికి తగు సలహాలు సూచనలు అందించారు.